తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
30డిసెంబర్ 2024
పేజీలు : 08


# సాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక వీర్ బాల్ దివస్..

**రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి..**



రామగుండం, జనం సాక్షి:
సాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక వీర్ బాల్ దివస్ అని కొనియాడారు రామగుండం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి.ఆదివారం రామగుండం ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీలో ఆపార్టీ సీనియర్ నాయకులు తోట కుమారస్వామి ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాయకురాలు కందుల సంధ్యారాణి గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్. సాహిబ్జాదా ఫతే సింగ్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్‌జాదాస్ బాబా. జోరావర్ సింగ్ జీ.బాబా ఫతే సింగ్ జీల బలిదానం గుర్తుగా డిసెంబర్ 26వ తేదీని వీర్ బల్ దివస్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం. దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించడం లక్షలాదిమందికి శక్తి స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు. మొఘలులను ఎదిరించిన వీర్ బాల్ దివస్ భారత దేశ చరిత్రలోని ఒక అపూర్వ అధ్యాయాన్ని గుర్తు చేస్తుందని ఆమె అన్నారు.నేటి బాలలు సైతం అదే స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీశ్.తోట కుమార స్వామి. ఆశిష్ అగర్వాల్.విక్రమ్ ఆదిత్య.సదానందం.పల్లికొండ నర్సింగ్.ప్రకాశ్.రఘు సింగ్.అజీత్ సింగ్దర్గా ప్రసాద్.మంగళ సింగ్.లోచన సింగ్,అనిల్ సింగ్,.విక్రం సింగ్.జర్నల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణిసాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక వీర్ బాల్ దివస్ అని కొనియాడారు రామగుండం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ .

# మాజీ ప్రధాని మన్మోహన్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్దమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూంపెల్లి రాజయ్య, సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ రఫీక్, ఎండీ ముస్తక్, దాసరి గట్టయ్య, గడప కృష్ణమూర్తి, నగునూరి నర్సయ్య, మల్యాల మహేష్, మంథని రామస్వామి, సుతారి రాజేందర్, జంగపెల్లి శ్రీనివాస్,గర్రెపల్లి వెంకన్న, బంగారి గట్టయ్య, అలీ సత్తయ్య, నజీబ్, మట్ట నర్సయ్య, గోడిసేల స్వామి, బుర్ర సత్యం, జంగపెల్లి ఎల్లయ్య, చిప్పకుర్తి కనుకయ్య, మల్యాల చిన్న తిరుపతి, కొమ్ము సమ్మయ్య, చాట్ల రాజమల్లు, ఎనగంటి గోపాల్ రావు, చాట్ల గట్టయ్య, దయ్యాల సురేష్, షేమ్రాట్, దేవునిరి చెంద్రమోగిలి, దాసరి రామస్వామి, గోపాగోని కుమార్, చిప్పకుర్తి సత్యనారాయణ, మట్ట నర్సయ్య, చించు శ్రీనివాస్, నెలకంటి కుమార్, టెక్కం వెంకటేష్, కలవాలా సతీష్, గొట్టె మల్లేష్, ఇరుగురాల నర్సింగం, రానవేణి రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర కార్యాలయంలో టీబీజీకేఎస్ సమావేశం..

## జీడీకే.11వ గని పిట్ కమిటి ఎన్నిక..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానికి టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జీడికే.11వ గని కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిలుగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులకు అనేక హక్కులు సాధించడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు.జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన ప్రధానమైన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ను సాధించి యువ కార్మికులకు అండగా నిలిచామన్నారు.తద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపిన ఘనత తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానిదని పేర్కొన్నారు.కార్మికుల కోసం బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎనలేని కృషి చేశారని,అధికారంలో లేకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పోయాయన్నారు.బొగ్గుగనులను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వ కుట్రలకు మద్దతు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు.ఈ నేపథ్యంలో కార్మిక సమస్యల పరిష్కారానికి..వారి హక్కులు కాపాడేందుకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం చిత్తశుద్ధితో పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం టీబీజీకేఎస్ జీడీకే.11వ గని పిట్ కమిటీని ఎన్నుకున్నారు.పిట్ కార్యదర్శిగా వాసర్ల జోసెఫ్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా చంద్రు శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శులుగా పల్లె సురేందర్, సాయిచరణ్‌ను ఎన్నుకున్నారు.కేంద్ర కార్యదర్శి మోదుంపల్లి రాజేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, డివిజన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, కేంద్ర కోశాధికారి ఎల్.వెంకటేష్, చెల్పూరి సతీష్, కొండ్ర అంజయ్య, పర్లపెల్లి అభిషేక్, బొగ్గుల సాయి, మీస రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 2న ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాక

**నాగిరెడ్డిపేట,డిసెంబర్ 29 జనంసాక్షి**
ఎస్సీ వర్గీకరణ అభిప్రాయ సేకరణ కోసం ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ వచ్చే నెల 02న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు రానున్నట్లు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి పేట మండల గౌరవ అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్ కుంటోల్ల యాదయ్య ప్రకటనలో తెలిపారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పైన అనేక పోరాటాలు చేస్తున్నటువంటి సందర్భాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణ పైన అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్న సందర్భంగా జనవరి మొదటి వారంలో ఉమ్మడి నిజామాబాదు జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా మాదిగ మాదిగ ఉపకులాలకు 30 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో జరిగినటువంటి అన్యాయాన్ని తెలియజేస్తూ వినతిపత్రం ఇవ్వడానికి ఉమ్మడి జిల్లాలో ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని మనభాద మన ఆవేదనను ఏకసభ్య కమిషన్కు తెలిపే విధంగా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల సభ్యులు వర్గీకరణ విషయమై తమ తమ అభిప్రాయాలను దరఖాస్తులను నిజామాబాద్ కలెక్టరేట్లో ఆయనకు సమర్పించవచ్చని తెలిపారు. ఎస్సీ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, వైద్యులు,షెడ్యూల్ కుల సంఘాల నాయకులు ఇతర ఉద్యోగులు,ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వినతి పత్రాలు అందజేయాలని కోరారు.

# నేత్ర, దేహాదాతకు నివాళ్లు..



- **తండ్రి స్ఫూర్తితో కూతురు దేహదానానికి అంగీకారం..**
- **కుటుంబానికి సదాశయ, లయన్స్ క్లబ్ అభినందన..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
అన్ని దానాల్లోకెళ్ళ అవయవదానం గొప్పదని పలువురు ప్రతినిధులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడంతో పాటు మృతదేహాన్ని సైతం సిమ్స్ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మోహన్ సంస్మరణ సభను మృతుని నివాసంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నేత్ర, దేహాదాతకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దీ కవిత, ఆనంతరాములు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య తదితరులు మాట్లాడారు. నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. అపోహాలు, మూఢనమ్మకాలు వీడి అందరూ ముందుకు రావాలని కోరారు. మృతుని భార్య ఏవీ రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినిషా, అవినాష్, కూతురు అశ్విని దుఃఖంలో కూడా మోహన్ నేత్రాలను, పార్థివ దేహాన్ని దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. మృతుడు మోహన్ ను స్మరించుకుంటూ వేదికపై కళాకారుల బృందం పాటలు పడుతుంటే.. కుటుంబ సభ్యులతోపాటు పలువురు కంటతడి పెట్టారు.

**తండ్రి స్ఫూర్తితో కూతురు దేహా దానంకు అంగీకారం**

తండ్రి సంస్మరణ సభలో చిన్న కూతురు అశ్విని తండ్రిని స్ఫూర్తిగా తీసుకుంది.తన మరణానంతరం కూడా తన తండ్రిలాగే నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని అంగీకారాన్ని వేదికపై ప్రకటించింది. అశ్విని తీసుకున్న స్ఫూర్తదాయకమైన నిర్ణయాన్ని కుటుంబ సభ్యులతోపాటు బంధువులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు అభినందించారు.ఈ కార్యక్రమములో పలు సంఘాల ప్రతినిధులు లెనిన్, వాసు, డప్పు శంకర్ తదితరలు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా..ఉత్సాహంగా..

## పూర్వ విద్యార్థుల కలయిక..



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం నగరపాలక సంస్థ పరిధి 9వ డివిజన్ జనగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పెద్దబడి)లో 1992-93 పదోతరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో అపూర్వ సమ్మేళనంలో కలిశారు. 31 ఏళ్ల అపూర్వ కలయికతో చిన్నప్పుడు చదువుకున్న రోజుల నాటి మధురజ్ఞాపకాలను ఒకరినొక్కరు పంచుకున్నారు. ఇన్నేళ్ళ తరువాత కలుసుకున్న వారు పూర్వ రోజులల్లో గడిచిన ఎన్నో మరపురాని అనుభూతులను నెమరేసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పొద్దంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. 31 ఏళ్ల తరువాత కలిసిన వారంతా మరో ముప్పై ఏళ్ళైనా గుర్తుండేలాగ ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కలయికలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పి. భూమయ్య, జి. కిషన్‌రావు, సయ్యద్ సలీం, ఆర్. విశ్వనాథంను శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు సతీశ్ బాబు, చంద్రశేఖర్, హరిబాబు, జి. లక్ష్మణ్, ఎండీ రజాక్, ఎస్. రమేశ్, ఒజ్జల వెంకటేశ్వర్లు, జనగామ రవి, శరవందు, ఊర్మిళ, గౌసియాబేగం, రజిని, పద్మ, శరవందు, శ్రీవాణి, తదితరులు ఉన్నారు.



**నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**

వీణవంక డిసెంబర్ 29 ( జనం సాక్షి)

వీణవంక నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్,వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వాలీబాల్,కబడ్డీ,రన్నింగ్,షాట్ పుట్, పోటీలను ప్రారంభించిన బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహరాజు,సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్,కలిసి ఆదివారం ప్రారంభించారు. సుమారు 20 క్రీడా జట్లతో పాటు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రె నాని, రాయనవేని తిరుపతి,దూలం నరేష్,గోనెల పెద్దులు,నల్లవెల్లి శంకర్, కిరణ్, పూదరి కుమార్,దూలం సురేష్, ప్రశాంత్,రాము,అనిల్, హరీష్,గణేష్,రాజు మురళీ,వివిధ గ్రామాల క్రీడాకారులు క్రీడా అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ చదువాల తిరుపతి



సైదాపూర్ డిసెంబర్ 29 ( జనం సాక్షి) సైదాపూర్ మండలంలో ఆదివారం సాయంత్రం సైదాపూర్ ఎస్సై చదువాల తిరుపతి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, మత్తుపదార్థాలు, సారా, అక్రమ ఇసుక, ఇతర ప్రాంతాల మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలు నిర్వహించారు. అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనాలను సైలెన్సర్లను తొలగించారు. వాహనదారులు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. రికార్డులలు సక్రమంగా లేని వాహనాలను స్టేషన్లకు తరలించారు. డిసెంబర్ 31 రోజున మద్యం తాగి ఏలాంటి అల్లర్లకు పాల్పడవద్దని హెచ్చరించారు. కొత్త సంవత్సర వేడుకలు ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలనన్నారు.



# పీఎన్ఆర్ ట్రస్ట్ నిత్యావసర సరుకులు పంపిణీ..

గోదావరిఖని, జనంసాక్షి : ఈ నెల 15వ తేదీన కాలుజారి కిందపడటంతో గాయపడి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకున్నాడు. తండ్రికి సహాయం చేస్తూ కుమారుడు దాసరి శ్రీహరి కూడా జారిపడి ఎడమకాలు మడిమ విరిగింది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో పీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారిని పరామర్శించి, 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పెండ్రు డిలైట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మారం రాజ్‌కుమార్‌యాదవ్, ట్రెజరర్ పెండ్రు. జీవన్‌రెడ్డి, వాలెంటీర్లు నూతన్, రమేష్, స్వామి పాల్గొన్నారు.

# ఎల్లాపులు ఐక్యంగా హక్కులు పోరాడి సాధించుకోవాలి..

## ఎల్లాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..



గోదావరిఖని, జనంసాక్షి :

ఎల్లాపు కులస్తులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని జెమిని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ చంద మురళిమనోహర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని పట్టణంలోని ఎ.రావు ఎటర్నా ఆవరణలో ఎల్లాపు సంఘం నాయకులతో కలిసి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం గోదావరిఖని యూనిట్ ఎల్లాపు సంఘం గౌరవ అద్యక్షులు పుప్పాల విక్రమసింహారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షులు బేతి ప్రభాకర్ రావు,ప్రదాన కార్యదర్శి తులా నాగేందర్‌రావు, గోదావరిఖని యూనిట్ కులగణన దరఖాస్తు ఫారములను నమోదు చేసి కుల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎల్లాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సకలజనులకు భారత రాజ్యాంగమే దిక్సూచి..

◆ **టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి..** ◆ **ఘనంగా పూలే..అంబేద్కర్ జ్ఞానమాల..**

గోదావరిఖని, జనంసాక్షి :

ప్రపంచానికి జ్ఞానం అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సకలజనులకు స్ఫూర్తి ప్రదాతలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ఆర్జీ-వన్ ఉపాధ్యక్షులు వద్దేపల్లి శంకర్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న టీబీజీకేస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వద్దేపల్లి శంకర్, కేంద్ర కమిటీ నాయకులు నూనె కొమురయ్య పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మిరియాల రాజిరెడ్డి, వద్దేపల్లి శంకర్ మాట్లాడారు. ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని



సకలజనులకు భారత రాజ్యాంగం అందించిన గొప్ప మహెూన్నతుడని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవలు చిరస్మనీయమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా సకలజనులు ప్రధానంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఎదగాలని అందుకు బాబాసాహెబ్ అంబేద్కర్..జ్యోతిరావుపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బూడిద రాజయ్య, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవనిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి,ఆల్ ఇండియా అంబేద్కర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో-కన్వీనర్లు పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, జిల్లా కో-కన్వీనర్లు పోగుల రంగయ్య, గద్దల శశిభూషణ్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భారత్ భూషణ్ అవార్డుకు 'ఈదునూరి'



గోదావరిఖని, జనంసాక్షి :

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డుకు గోదావరిఖనికి చెందిన సామాజికవేత్త, పలు సేవా సంఘాల నిర్వాహకులు ఈదునూరి శంకర్ ఎంపికైనట్టు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ న్యూఢిల్లీ నిర్వాహకులు డాక్టర్ మనీష్‌గవాయి, ఇండియన్ గెలాక్సీ పౌండేషన్ న్యూఢిల్లీ నిర్వాహకులు ప్రియాంక సాతే తెలిపారు. జనవరి 3వ తేదీన క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్..ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని న్యూమహారాష్ట్ర సదన్‌లో నిర్వహించు కార్యక్రమంలో ఈ అవార్డును ముఖ్యఅతిధులు కేంద్ర సామాజిక సాధికారిక శాఖ మంత్రి రాందాస్ హత్వాలే,నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా,నేషనల్ ఉమెన్ కమిషన్ చైర్మన్ విజయ కె .రహత్కర్ చేతులమీదుగా అవార్డు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. గత కొంతకాలంగా సామాజిక సేవలు, దళిత చైతన్య కార్యక్రమాల్లో చురుకైనపాత్ర శంకర్ పోషిస్తున్నాడు. జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ..



**గంభీరావుపేట డిసెంబర్ 29 (జనంసాక్షి):**
ఆదివారం గంభీరావుపేట పట్టన కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్, అధ్వర్యంలో సియం సహాయం నిధుల నుండి 9 మంది నిరుపేదలకు మొత్తం 2,94,500/- రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఇ సందర్భంగా హమీద్ గారు మాట్లాడుతూ గతంలో ఎ ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకొలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సారాధ్యము లో మంత్రులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ శాశన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్లా నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి , సహకారంతో , ఇప్పటి వరకు గంభీరావుపేట పట్టన కేంద్రంలోని నిరుపేదలకు దాదాపు 50 లక్షల రూపాయలకు పైగాఎల్ ఓ సి , సి ఎం ఆర్ ఎఫ్ రూపం లో నిరుపేదలను ఆర్థికంగా, ఆదుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని హమీద్ గారు సంతోషాన్ని వ్యక్త పరిచారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు పార్టీ శ్రేణులు, నిరుపేదలకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇ కారిక్రమంలొ హమీద్ , తో పాటు పార్టీ సోషల్ మీడియా (గౌరి) శంకర్, ఎడబోయిన ప్రభాకర్, అక్క పెల్లి బాలయ్య, జంగం రాజులు ,గుడికాడి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్, యండి యదుల్లా గుడికాడి కుమార్, పెద్దవేణి మల్లయ్య, బంగ్లా రాజు, లక్కం నాంపల్లి ,ఎగదండి మహేష్ ,వినోద్, బంటు ప్రసాద్ మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాయికల్ డిసెంబర్ 29(జనంసాక్షి):**
రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన జంగిలి సుదర్శన్(40) ప్రైవేట్ పాఠశాల వాహనం నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కాగా ఈ నెల 3న మల్లాపూర్ మండలం రేగుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించి తుంటి ఎముక వద్ద బాల్ దెబ్బతినడంతో శస్త్ర చికిత్స చేశారు.ఆరు నెలలు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. డ్రైవర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న పట్టణంలోని ప్రగతి హై స్కూల్ లో 2002-2003 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మిత్రబృందం, ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) సభ్యులు ఆదివారం రోజున సుదర్శన్ కు రూ.18 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ...మానవ సేవే... మాధవ సేవ అని మనసున్న మారాజులు.. స్పందించే దాతలు నేరుగా డ్రైవర్ సుదర్శన్ 9573967770 ను సంప్రదించి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.



## బోధన్ లో బుల్లెట్ రెడ్డి సినిమా షూటింగ్

బోధన్, డిసెంబర్ 29 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణ శివారులోని కమ్మ సంఘం ఆవరణలో బుల్లెట్ రెడ్డి సినిమా షూటింగ్ ఆదివారం ప్రారంభమైంది. ఈ చిత్రంలో హీరోగా ఆది నారాయణ, హీరోయిన్ గా మేఘ నటిస్తున్నారు. ఫైట్ మాస్టర్ ఖయ్యూమ్ ఆధ్వర్యంలో ప్రస్తుతం పోరాట సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన విలన్లు ప్రత్యేక పాత్రలో కనిపిస్తున్నారు. ఈ సందర్భంగా హీరో ఆది నారాయణ మాట్లాడుతూ, బుల్లెట్ రెడ్డి సినిమా ఇప్పటికే కుంటాల ప్రాంతంలో కొన్ని సీన్లు తీయడం జరిగిందని ప్రస్తుతం బోధన్ లో రెండు రోజులపాటు ఫైట్స్ సన్నివేశాలను చిత్రీకరించడం జరుగుతుందని ఆయన వివరించారు. అయితే బోధన్ లో షూటింగ్ కు పర్మిషన్ ఇచ్చిన బోధన్ ఏసీపీ శ్రీనివాస్, కమ్మ సంఘం నిర్వాహకులు శివన్నారాయణ తో పాటు పలువురికి సినీ హీరో ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఫైట్ మాస్టర్ కరాటే ఖయ్యూమ్, చిత్ర యూనిట్ బృందం సభ్యులు ఉన్నారు.






## స్పెషల్ ఆఫీసర్ల నియామకంపై నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నిజాంసాగర్ డిసెంబర్ 29 (జనంసాక్షి):**
నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం నాడు సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ 20 రోజులుగా సమ్మె చేస్తున్న పరిష్కారం చూపించకుండా అధికారులు కస్తూర్బాలలో ప్రత్యేక అధికారులను నియమించడం తో వారికి పుష్పగుచ్చమిచ్చి నిరసన తెలపడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తపరచిన సమయంలో హనుమకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నాకు అప్పటి పిసిసి అధ్యక్షుని హెూదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వచ్చి మీయొక్క సమస్యను మేము అధికారంలోకి రాగానే 10 నిమిషాలలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమరే అధికారంలో ఉండడం వల్ల మా యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పే స్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల విద్యాధికారి వై. తిరుపతిరెడ్డి, మహమ్మద్ నగర్ మండల విద్యాధికారి ఎల్ .అమర్ సింగ్ కేజీబీవీ ఇంచార్జి, స్పెషలాఫీసర్ సమత ,ఏం ఐ ఎస్ కోఆర్డినేటర్ జె. రాజు, సిఆర్పిలు కె .వెంకటరామ గౌడ్,, వి.శంకర్ గౌడ్, పి. నర్సింలు, బి. శ్రీధర్ కుమార్, పిటిఐలు జి హరీష్, కె.భూమయ్య కేజీబీవీ ఉపాధ్యాయులు రజిత, సరిత, రమాదేవి, పర్జన సిబ్బంది అనిత, కవిత లావణ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మకరసంధ్య మాసపత్రిక పుస్తకావిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (జనంసాక్షి)**
మకరసంధ్యమాసపత్రిక పుస్తకావిష్కరణ కామారెడ్డి పట్టణంలోని గణపతి క్షేత్రంలో ఆదివారం గణపతి మాహాత్యముతో ప్రచురితమైన వ్యాసము గల మకర సంధ్య మాసపత్రిక ఆవిష్కరింపబడినది. వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, యజ్ఞం సంపత్ శర్మ, పత్రికా సంపాదకులుశరణ దాసు, సుతారి అంజయ్య, బొంబోతుల రవి, విశ్వం గుప్త, పిట్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ జనరల్ స్టోర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జనరల్ స్టోర్స్ అసోసియేషన్ ఆండ్ బుక్ సెల్లర్స్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగడం జరుగుతుందని, ఏకగ్రీవంగా సభ్యులు తీర్మానించడం జరిగింది.
ఆసోసియేషన్ అధ్యక్షులుగా కొమ్మ శ్రీనివాస్,గణేష్, జనరల్ స్టోర్స్ బుక్ సెల్లర్స్,ప్రధాన కార్యదర్శిగా గంప సుధాకర్, తిరుమల జనరల్ స్టోర్స్ బుక్ సెల్లర్స్,కోశాధికారిగా గంప ప్రసాద్,కృష్ణ ప్రసాద్, బుక్ సెల్లర్స్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# రోడ్డు బాగు కోసం నడుం బిగించిన ఎమ్మెల్యే మదన్మోహన్

- రెండేళ్లగా ఎదురు చూస్తున్న రోడ్డు పనులు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్
- 14 కోట్లు రోడ్డు విలువ - రెండు కోట్ల నిధులు మంజూరు

**గాంధారి డిసెంబర్ 29 జనంసాక్షి**
ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం 14 కోట్ల రూపాయలతో మంజూరైన తారు రోడ్డు పనులు కాంట్రాక్టర్ రోడ్డుపై కంకర వేసి చేతులు ఎత్తివేశారు. రెండేళ్ల నుంచి జిల్లా కేంద్రమైన కామారెడ్డి కి వెళ్లడానికి మేడిపల్లి నుంచి పొతంగల్ కలన్ కంకర రోడ్డుపై ప్రయాణించడం ఒక నరకంగా మారింది. చివరికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, రోడ్డు బాగు కోసం కృషి చేయడం వల్ల, ప్రస్తుతం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గాంధారి మండలం పెద్ద పోతంగల్ నుంచి మేడిపల్లి గ్రామాల మధ్య ఉన్న బుగ్గగండి రోడ్డు గుంతలమయం, కంకర తేలి ప్రయాణికులు నరకయాతన పడుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే రోడ్డు బాగు కోసం నడుం బిగించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్, స్పందించి అధికారులతో మాట్లాడగా కాంట్రాక్టర్ సమస్య వల్ల రోడ్ నిర్మాణ పనులు మధ్యలోనే అడిగిపోవడం జరిగింది. తెలుసుకొన్న ఎమ్మెల్యే పెండింగ్ బిల్లుల సమస్య పై కాంట్రాక్టర్ తో మాట్లాడి 14 కోట్ల విలువ అయిన బుగ్గ గండి రోడ్డు, బిటి రోడ్డు పనులు కొరకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు.శనివారం నుంచి ఈ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ప్రయాణికులు ఎమ్మెల్యే



కృషిని అభినందిస్తున్నారు. గాంధారి మండల ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించాలి –వడ్డేపల్లి శ్రీనివాస్

**మల్లాపూర్ డిసెంబర్29 (జనంసాక్షి)**
ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలనుఇంటింటావివరించాలని మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డేపల్లి శ్రీనివాస్ అన్నారు మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ నిర్మాణం కోసం మజురైన ఎంపీ లాండ్స్ నిధులు 3 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లను గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలనీ అలాగే హనుమాన్ దేవాలయనికి



నిధులు మంజూరు చేసినదుకు గాను రత్నాపూర్ గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపరు ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మరియు బిజెపి మహిళా జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బైనా ప్రశాంత్ శక్తి కేంద్రం ఇంచార్జి సరికేల్లా నర్సిరెడ్డి బూత్ అధ్యక్షులు మహేందర్, రాజశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**చొప్పదండి , డిసెంబర్ 29 (జనంసాక్షి):**



ఒంటరితనం భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై అనూష తెలిపిన వివరాల ప్రకారం చొప్ప దండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సుంకేపల్లి శంకరమ్మ వయసు( 51 ) కి ఒక కొడుకు ,ఒక బిడ్డ ఇరువురికి వివా హాలు జరిగినవి. కొడుకు కరీంనగర్ లో ఉద్యోగం చేస్తున్నాడు .కూతురు గోదావరి ఖనిలో ఉంటుంది. మృతురాలు శంకరమ్మ భర్త శంకరయ్య కూడా కరీంనగర్లో కొడుకు వద్ద ఉంటూ ఒక హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. శంకరమ్మ ఒక్కతే చొప్ప దండిలో ఉంటుంది. ఒంటరితనంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తోడ వడంతో జీవితం పైన విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం ఇంటికి తన కొడుకు సంతోష్ ,అతని బావమరిది రాజ్ కుమార్ వచ్చి చూడగా ఇంటిలో తలుపులు మూసి ఉండడంతో తన తల్లిని ఎంత పిలిచినా కూడా తలుపు లు తీయకపోయేసరికి అనుమానం తో కిటికీలో నుండి చూడగా రేకుల షెడ్డు రా డుకి చీరతో ఆత్మహత్య చేసుకున్న తన తల్లి ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చి నాడు. ఇట్టి సంఘటనపై మృతురాలి కొడు కు సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చే రుకొనికేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు అంబేద్కర్ సాహిత్య జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ



**సుల్తానాబాద్,డిసెంబర్ 29(జనంసాక్షి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ సాహిత్య జీవితచరిత్ర పుస్తకాలను ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు సంకనపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలువురు సంఘం నాయకులు హాజరై అంబేద్కర్ సాహిత్యజీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకఅధ్యక్షులు లింగ మల్ల శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో అన్ని గ్రామాలలో అంబేద్కర్ సాహిత్య జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మామిడిపల్లి బాపయ్య, ఆసంపల్లి వాసు, బచ్చలి రాజయ్య, కోటగిరి పాపయ్య, న్యాతర్రి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర సాహిత్య పుస్తకాలను పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని గ్రామ గ్రామాన పంపిణీ చేస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాలకు సంబంధించిన మహోన్నత గొప్ప నాయకుడని, కానీ కులాలకు పరిమితం చేస్తూ అంబేద్కర్ను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రైతు విభాగం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా సంకనపల్లి లక్ష్మణ్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య, కాళేశ్వరం జోన్ అధ్యక్షులు బచ్చలి రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు న్యాతరి ప్రభాకర్, ఆసం పల్లి వాసు, మాజీ ఎంపిటిసి సభ్యులు తిప్పారపు దయాకర్, కోటగిరి పాపయ్య,మాజీ వార్డు సభ్యులు ఆరెపల్లి ఇలా రావు, నాయకులు ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులుచిలుక రాజేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బీసీ హాస్టల్ అధ్యక్షునిగా అన్వేష్, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, ఎస్సీ హాస్టల్ అధ్యక్షునిగా పెద్ది వంశీ, ప్రధాన కార్యదర్శి వినయ్ ఎన్నికయ్యారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

## ఎస్సై కే రాజు

**మల్లాపూర్ డిసెంబర్29 (జనంసాక్షి)**




మల్లాపూర్ మండల పరిధిలో గల ప్రతి ఒక్కరికి, ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై. కే రాజు.తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు సంబరంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31 రోజున, నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళ్లు, చట్టాన్ని అతిక్రమిస్తే, వారిపై కటిన చార్యలు తీసుకుంటామని ఎస్సై కే రాజు సున్నితంగా హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్య నేరమని ఆయన తెలిపారు. ఒక్కసారి కేసులు నమోదైతే, చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇదిలావుంటే, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 29, (జనంసాక్షి):**



ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని గొర్రె, మేకల సంత సమీపంలో కామారెడ్డి – సిరిసిల్ల ప్రధాన రహదారిపై శనివారం రాత్రి ద్విచక్ర వాహనంతో గేదెను ఢీ కొని గుండారం గ్రామానికి చెందిన భూక్య నరేష్ (33) అనే గిరిజన యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటనలో గేదె కూడా అక్కడికక్కడే మృతిచెందింది. నరేష్ గుండారం గ్రామం నుండి ద్విచక్రవాహనంపై శనివారం సాయంత్రం సిరిసిల్లకు వెళ్లి రాత్రి 11 గంటల ప్రాంతములో తిరిగి గుండారం వస్తుండగా వెంకటాపూర్ గ్రామ సమీపంలో గేదెను ద్విచక్రవాహనంతో ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయ పడిన నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమా కాంత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నరేష్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. మృతుడికి తండ్రి శంకర్, తల్లి సునిత, అన్న రవిలు ఉన్నారు.

## జయ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం..

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 29, (జనంసాక్షి):
ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గల జయ ఆసుపత్రిలో ఆదివారం సిరిసిల్లకు చెందిన డాక్టర్ మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలపై ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఏ మోహన్ కృష్ణ, ఎంఎస్, ఈఎన్టి వివిధ సమస్యలతో వచ్చిన రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. చెవి సమస్యలతో వచ్చిన వారికి ఉచితంగా వినికిడి పరీక్షలు చేసి వైద్య సేవలు అందించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో 41 మంది వైద్య సేవలు పొందారు. ఉచిత వైద్య శిభిరంలో డాక్టర్ బాబు, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ దినేష్, అనంతుల శివప్రసాద్ పాల్గొన్నారు.



# నిర్లక్ష్య వైద్యంతో మహిళ మృతికి కారణమైన ఆర్ఎంపి రిమాండ్..

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 29, (జనంసాక్షి):
గంభీరావుపేట మండలంలోని తుర్కకాశిపల్లికి చెందిన మహిళ మరణానికి కారణమైన ఆర్ఎంపి జజ్జరి దేవేందర్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సముద్రలింగాపూర్ గ్రామము, తుర్కాకాశి పల్లికి చెందిన మహమ్మద్ ఖాసీంబీ (30) అనే మహిళకు గురువారం రోజున జ్వరం రాగా ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ జజ్జరి దేవేందర్ వద్దకు వెళ్లగా ఆర్ఎంపి దేవేందర్ ఖాసీంబీని పరిశీలించి ఇంజక్షన్లు ఇచ్చి మందులు ఇవ్వగా శుక్రవారం జ్వరం తగ్గకపోయేసరికి మరల దేవేందర్ వద్దకు తీసుకొని వెళ్లగా ఖాసీంబీకి గ్లూకోజ్లు పెట్టగా ఖాసీంబీ స్పృహ కోల్పోగా బంధువులు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రోజున మృతిచెందిందని డాక్టర్లు తెలుపగా, ఖాసీంబీ భర్త మహమ్మద్ అజీమ్ ఆర్ఎంపి నిర్లక్ష్యం మేరకు తన భార్య మృతిచెందిందని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ కేసు నమోదు చేయగా, సిఐ శ్రీనివాస్ దర్యాప్తు చేసి ఆర్ఎంపి దేవేందర్ని అరెస్ట్ చేసి రిమాండ్కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. ప్రజలు అనారోగ్యంతో ఉన్నప్పుడు కనీసం వైద్యం తెలియని ఆర్ఎంపిల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రభుత్వ వైద్య సదుపాయాలు, అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలన్నారు. జిల్లాలో ఉన్న ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స



మాత్రమే చేయాలే తప్ప క్లినిక్ల పేరుతో తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు మీదకు తీసుకువస్తే చట్ట ప్రకారం క్రిమినల్ కేసలు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ ఆర్ఎంపిలను హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు పరిశీలన : జిల్లా పరిషత్ సీఈవో నరేందర్..

సుల్తానాబాద్,డిసెంబర్ 29(జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ సూచించారు. శనివారం మండలంలోని నీరుకుల్ల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరితగతిన క్షేత్రస్థాయిలో నిర్వహించి, ఈనెల 31 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 17 లక్షల పాఠశాల మరమ్మత్తుల పనులను పరిశీలించారు. పాఠశాల పనులు నాణ్యతతో చేయాలని, తొందరగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్య దర్శన్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే మండలంలోని మొత్తం 11268 గాను ఇప్పటికి 5400 ఇండ్ల సర్వే దాదాపు 95 శాతం పూర్తి అయిందని వివరించారు. మండలంలోని కొన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందుబాటులో లేనందున సర్వే కొంత ఆలస్యం జరుగుతుందని ఎంపీడీవో



దివ్య దర్శన్ రావు పేర్కొన్నారు. మిగతా ఐదు శాతం సర్వే వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**జనవరి రెండున శ్రీవాణి కళాశాలలో**

**సుల్తానాబాద్, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 2 న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధి , మాటేటి సంజీవ్ కుమార్, పూసల సాంబమూర్తి,పిట్టల వెంకన్న, డిస్ట్రిక్ట్ చీఫ్ కో ఆర్డి నే టర్ వలస నీలయ్య తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని అంతేకాకుండా,కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని ఆపరేషన్ అవసరమైన వారు ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డ్ తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినిగా చేసుకోవాలని వారు కోరారు.



## కవి బియ్యని తిరుపతికి పురస్కారం

**రామగిరి, డిసెంబర్ 29(జనంసాక్షి) :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం. కే.బి.యన్. కళాశాల ఆవరణలో 6 వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం నిర్వహించారు. ఇందులో జరిగిన కవి సమ్మేళనంలో మంథని జేఎన్టీయూ లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించే బియ్యన తిరుపతి పాల్గొని తెలుగు తల్లి మీద కవిత గానం చేశారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అన్నదమ్ములు లాగా కలిసి ఉండాలని తన కవిత “ గానం చేశారు. ముఖ్య అతిథి లు ప్రముఖులు కవులు కళాకారులు సినీ రచయితలు ఆయనను అభినందించి శాలువాలతో సన్మానించి పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం. వి జి.భువనేశ్వర్ రావు. రసరాజు, చన్న వెంకట్రామయ్య, శశిరేఖ ధర్మదేవ ప్రసాద్, భువన చంద్ర, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, పలువురు సినీ గేయ రచయితలు, తెలంగాణ కవులు గోరటి వెంకన్న. సుద్దాల అశోక్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎస్సై రాజు శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు..

మల్లాపూర్ డిసెంబర్ 29 (జనం సాక్షి)
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ ప్రసాంశా పత్రం అందుకున్న సందర్బంగా నేడు మల్లాపూర్ ఎస్సై రాజు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినబీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరి రాకేష్ యాదవ్ అన్నారు.





## మల్లూరు లో గోవింద్ మహారాజ్ భిక్షాటన

**నిజంసాగర్ డిసెంబర్ 29 (జనంసాక్షి)**
నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో జుక్కల్ గోవింద్ మహారాజ్ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆదివారం నాడు ఉదయం గ్రామంలో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను గ్రామంలోకి ఆహ్వానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జుక్కల్ మండల కేంద్రంలో గల శ్రీరామ మందిరంలో శ్రీరామ నవమి సందర్భంగా భక్తులకు భారీ ఎత్తున మహన్నదానా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని దానిలో భాగంగానే గ్రామాల్లో భక్తుల ద్వారా దాన్యం సేకరించి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు జైహింద్ రెడ్డి, కిషన్ భాయ్ సాబ్, విట్టల్ రెడ్డి, నారాయ ణ సెట్, వెంకటరాములు, సతీష్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్డ్ ఉద్యోగులు



**రామగిరి, డిసెంబర్ 29 (జనంసాక్షి)** రామగిరి మండలం సెంటినరీ కాలనీ సాయిరాం గార్డెన్ లో ఆదివారం సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇలాంటి సమావేశం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతగానో బాగుందని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులందరూ వారి యోగ క్షేమాలు తెలుసుకొని కాసేపు వారు ఉద్యోగం చేసిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. అలాగే తమ డిమాండ్లను సింగరేణి యాజమాన్యం నెరవేర్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగి లేదా అతని భార్య మృతి చెందితే ప్రతి ఒక్కరూ రూ.100 ఆర్థిక సహాయం కింద అందించాలని ఆర్జీ–3 లో ఒక రెస్ట్ హాల్ కు భూమి కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, పీ.పీ.ఓ కాపీలు విశ్రాంతి ఉద్యోగుల ఫోన్ కు మెసేజ్ అందేలా చూడాలని, సీపీఆర్ఎంఎస్ స్కీము రూ.20 లక్షల ఇన్సూరెన్స్ కు పెంచాలని, ఈ స్కీము అమౌంట్ బ్యాలెన్స్ మెసేజ్ ద్వారా తెలియజేయాలని తీర్మానించారు. 1.1.2016 నుండి గ్రాడివిటీ ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, దిగిపోయిన కార్మికులకు ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, అధికారులకు ఇస్తున్న మాదిరిగా విశ్రాంతి కార్మికులకు సంవత్సరానికి అవుట్ పేషెంట్ కింద రూ 35 వేలు ఇవ్వాలని, ప్రతి లాభాల వాటా నుండి 10 శాతం ఇవ్వాలని, పెన్షన్ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని, 11వ వేజ్ బోర్డు లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్, ఎరియర్స్ ఫిక్సేషన్ చేసి, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతి ఏరియా లో ఖాళీగా ఉన్న క్వార్టర్లను విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించాలని, విశ్రాంతి ఉద్యోగులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతమ్ శంకరయ్య, వేగోళపు మల్లయ్య, సురభి ప్రసాద్, రాజ సమ్మయ్య, తోట మొండయ్య, పట్నం సత్యనారాయణ, పగడాల జగదీష్,పాముల శేషగిరి, గజెల్లి. వెంకన్న, చెల్కల జవహర్, కొప్పుల రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను ఎమ్మెల్యే విజయరమణారావుకు అందజేసిన పడాల సతీష్ గౌడ్



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుడు పడాల సతీష్ గౌడ్ ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి టెక్సమో బాలాజీ పంప్స్ మోటార్స్ నూతన సంవత్సర 2025 సంవత్సర డైరీ తో పాటు క్యాలెండర్ ను ఎమ్మెల్యే విజయరమణారావుకు అందజేశారు.ఈ సందర్భంగా అడ్వాన్స్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## తొగర్రాయిలో ఉచిత వైద్య నిక్షయ్ ప్రోగ్రాం



**సుల్తానాబాద్,డిసెంబర్ 29(జనంసాక్షి) :**
గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ ఆదేశాల మేరకు మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరంతో పాటు నిక్షయ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 76 మందికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి, టిబి అనుమానితుల నుండి 25 స్పూ టం శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి వైద్యులు అనుదీప్, సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, ఎమ్మెల్ హెచ్ పి స్వాతి, టిబి,సూపర్వైజర్ సురేందర్, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కూర సావిత్రిని సన్మానించిన కొమ్ము బాలయ్య



**ముస్తాబాద్ డిసెంబర్ 29( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రి తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సందర్భంగా. కుర్రసావిత్రిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య , గూడెం మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్ , మాజీ ఏం సి డైరెక్టర్ కోలా పరుశరాములు గౌడ్ , బాలయ్య గూడెం డాక్టర్ రాజలింగం, రాజానర్స్ గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# సైదాపూర్ మండల విలేకరుల సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా కార్యవర్గ సభ్యులు సారబుడ్ల రాజిరెడ్డి



**సైదాపూర్,డిసెంబర్29 (జనంసాక్షి):**
సైదాపూర్ మండలంలో పనిచేస్తున్న విలేకరులకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేవని టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఈసీ మెంబర్ సారబుడ్ల రాజిరెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం కరీంనగర్ ప్రెస్ భవనంలో కరీంనగర్ ఈసీ తొలి సమావేశం అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఈసీ సమావేశంలో పాల్గొన్న ఈసీ మెంబర్ సారబుడ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇప్పటివరకు సైదాపూర్ మండల విలేకరులు ఎలాంటి లబ్ధి పొందలేదని తన ఆవేదన సభా దృష్టికి తీసుకెళ్లారు.సైదాపూర్ మండలం హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్నందున కరీంనగర్ జిల్లా,సిద్దిపేట జిల్లా,హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్నందున మాకు హుజురాబాద్ కానీ హుస్నాబాద్ లోనైనా ఇంటి స్థలం ఇప్పించాలని రాష్ట్ర,జిల్లా సంఘం నాయకులు సైదాపూర్ మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని సారబుడ్ల రాజిరెడ్డి కోరారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూఅధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్,కార్యదర్శి కే.చంద్రశేఖర్, జాతీయ కార్యవర్గ సభ్యులు శేఖర్, రాష్ట్ర హెల్త్ కమిటీ బల్మూరి విజయ సింహారావు, జే.మారుతి, నర్సింగోజు మహేంద్ర చారీ, కార్యవర్గ సభ్యులు, తదితర మండలాల విలేకరులు పాల్గొన్నారు.



# ఆలయ దాతకు సన్మానం..

ముత్తారం డిసెంబర్ 29(జనంసాక్షి)
ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామంలోని శ్రీ సీతారామ ఆలయనికి రూ. 1.11 వేల 116 వేల రూపాయలు ఆలయ నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చిన కొత్తపల్లి మధుకర్ గౌడ్ ఇవ్వగా వారిని ఆలయకమిటీ సభ్యులు ఆదివారం రోజున పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, తీర్తాల స్వామి, తీర్థల మల్లయ్య, అల్లం లక్ష్మి రాజం, పెట్టెం లింగయ్య, జంభోజు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 29 (జనంసాక్షి) :
గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి నదిలో గోదావరిఖని గణేష్ నగర్‌కు చెందిన నాగపెల్లి సత్యనారాయణ (58) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటనకు సంబంధించి సీఐ ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. తరుచుగా అనారోగ్య సమస్యల అధికమవ్వడంతో ఆదివారం తన స్కూటిపై తన భార్యకు బయటికి వెళ్లుతున్నాని చెప్పి గోదావరి బ్రిడ్జిపై తన స్కూటిని అక్కడ నిలిపి వేసి ఆధార్‌కార్డు అక్కడ పెట్టి గోదావరినదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య జయప్రద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉండగా వారు విదేశాల్లో స్థిరపడినట్లు తెలిపారు.





# శ్రీరామ క్లినిక్‌లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

**హుజురాబాద్, డిసెంబర్ 29 ( జనంసాక్షి) :**
పట్టణంలోని సూపర్ బజార్ లోని శ్రీరామ పాలి క్లినిక్ లో ఆదివారం ముందస్తు నూతన సంవత్సర%శీ% 2025 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ బెస్ట్ న్యూరో సర్జన్ అవార్డు గ్రహీత "డాక్టర్ ఎస్ మధు బాబు ఎమ్మెస్ ఎం సి హెచ్" ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముందస్తు వేడుకలను నిర్వహించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హాస్పిటల్ యాజమాన్యం నంబి భరణి కుమార్, ముస్కె శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్, హాస్పిటల్ స్టాప్ దీపిక ,సునీత, నిమ్మటూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు



రామగిరి, నవంబర్ 29(జనంసాక్షి) :
రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన చిందం రమేష్, సల్పాల సదానందం, ఉడుత ముకుందము, ఉడుత సంజీవ్, పల్లె ఐలయ్య, ఇంట్లో జరిగిన పట్నాలకు, జూలపల్లి గ్రామానికి చెందిన ఎలబోయిన తిరుపతి ఒగ్గు పూజార్ లు పాల్గొని మల్లన్న పట్నాలు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆశార వంతులు పాల్గొని ఒగ్గుడోలు , డమరుకం వాయిద్యాలతో శనివారం పుట్ట బంగారంతో మొదలై ఆదివారం లగ్న పట్నంతో వైభవంగా మల్లన్న పట్నాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు బేద్ది రాజ కొమురయ్య, కోగొండ మోహన్, కుమార్, కిట్టు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యాసంస్థల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి,డిసెంబర్ 29(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించడం జరిగింది.ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఎదుగుదలకు కాలసూచిక అవసరమని,ఈ నూతన సంవత్సరం జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్లు ఊడ్చి నిరసన కార్యక్రమం

పెద్దపల్లి,డిసెంబర్ 29(జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి హన్మకొండ లోని ఏకశిలా పార్కు వద్ద ఏదయితే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందో ఈ హామీని అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత20 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా రోడ్లు ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులు కుంబాల సుధాకర్,రాజ్ కుమార్ జిల్లా మెసెంజర్ సంఘం అధ్యక్షులు సంపత్ కుమార్ ,రాష్ట్ర జిల్లా నాయకులు రహీముద్దీన్,ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్ ఐఇఆర్పి పిటిఐలు కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్లు స్వప్న ,కమల, జ్యోతి, పిట్ట భాస్కర్, కోల నాగరాజు ,పిల్లి రమేష్,జిల్లా డీఈఓ ఉద్యోగులు రవీందర్,సిఆర్టి పిజి సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,ఏఎన్ఎం పిఈటి అకౌంటెంట్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.






# సీఎం కప్పుకు ఎంపికైన నిట్టూరు విద్యార్థులు

పెద్దపల్లి,డిసెంబర్ 29(జనంసాక్షి) :
ఈనెల 30 నుండి జనవరి 2 వరకు వరంగల్ లో జరగనున్న సీఎం కప్ కు ఎంపికైన నిట్టూరు విద్యార్థిని విద్యార్థులు .ఈనెల 18 19వ తేదీన జరిగిన జిల్లా స్థాయిలో ఎంపికై అత్యధిక ప్రతిభ కనబరిచినందుకు వీరు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య గ్రామస్తులు వీరిని అభినందించారు .ఏ వినయ్, ఎం నవీన్, ఏ నగేష్ ,అశ్విన్,బి వినయ్, గర్ల్స్ విభాగంలో ఏ సాత్విక, అక్షర, ఈ లావణ్య, ఏండి టీనా, బి వర్ష ,ఎంపికయ్యారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పేరు పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు వీరి యొక్క ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అతి త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం

## టియుడబ్ల్యుజే (ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** టియుడబ్ల్యుజె (ఐజెయు) కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశాన్ని స్థానిక ప్రెస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంవత్సర కాలంగా కరీంనగర్, హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై నెలకొన్న సమస్య పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం జిల్లా శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. కరీంనగర్ పట్టణంలో ఇళ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులు, పొందవలసిన జర్నలిస్టులు సమిష్టిగా కృషి చేస్తే సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకూడదని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్ మాట్లాడుతూ, త్వరలోనే కరీంనగర్, హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల పక్షాన జిల్లా కమిటీ పోరాటం



చేయాలని స్పష్టం చేశారు. వీటితోపాటు జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండాగా పెట్టుకున్న అంశాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల ప్రమాద బీమా, హెల్త్ కార్డులు, శిక్షణ తరగతులు, సబ్ కమిటీలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. సభ్యులు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం పలు ముఖ్యమైన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదం తోపాటు సబ్ కమిటీలను నియమించినట్లు అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జానంపేట మారుతి, రాష్ట్ర నాయకులు బల్మూరి విజయసింహారావు, నర్సింగోజు మహేంద్ర చారి, ఒంటెల కృష్ణ, ఈద మధుకర్ రెడ్డి, మార్త ప్రకాష్, సయ్యద్ ఇమామ్, కోశాధికారి గాజుల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఎండి సుకూర్, ఏ శైలేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు దాడి సంపత్, పోలు సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, బుర్ర పరశురామ్, డి. రాజశేఖర్, సిరిసిల్ల అనిల్ కుమార్, డి కుమారస్వామి, బి.తిరుపతి, మోసిన్ మొయినుద్దీన్, నర్సింగం, చేతన్ క్రాంతి, కె. రఘు, మహమ్మద్ రఫీ, కె. గంగరాజు, ఎస్. రాజిరెడ్డి లు పాల్గొన్నారు.

**నామినేటెడ్ నియామకాలు :** ఎన్. భరణి కుమార్ : ఉపాధ్యక్షులు, హుజురాబాద్, కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు
సంబోజి శేఖర్ – చొప్పదండి, ఎండి మునీర్ – వీణవంక, జి స్వామి – శంకరపట్నం, జి. కేశవరెడ్డి
ఎండి అస్గర్ హుస్సేన్ – కరీంనగర్, మహమ్మద్, అఫ్జల్ పాషా, పి. సదానందం – కరీంనగర్,
వేల్పుల సునీల్ కుమార్ – హుజురాబాద్

**అనుబంధ కమిటీలు :** దాడుల నివారణ కమిటీ
శ్రీరామ్ రవీందర్ – కన్వీనర్ గంగాధర,
సిహెచ్ సత్యరాజ్ – సభ్యులు హుజురాబాద్,
జె వెంకటస్వామి – సభ్యులు చిగురుమామిడి,

**నిజ నిర్ధారణ కమిటీ :**
ఎంఏ అసద్ – కన్వీనర్, కరీంనగర్,
కె సృజన్ కుమార్ – సభ్యులు, తిమ్మాపూర్,
జె సుమ – సభ్యురాలు, కరీంనగర్,

**జర్నలిస్టుల సంక్షేమ కమిటీ :**
తోడేటి తిరుపతి – కన్వీనర్, కరీంనగర్,
ఆర్ విష్ణుమూర్తి – సభ్యులు, మానకొండూరు,
అల్లాడి శ్రీనివాస్ – సభ్యులు సబ్ ఎడిటర్, కరీంనగర్,

**స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కమిటీ :** వడ్లకొండ సదానందం – కన్వీనర్, కరీంనగర్,
వి. భాస్కర్ – సభ్యులు, ఇల్లంతకుంట, బొడ్డు శ్రీనివాస్ – సభ్యులు

# నూతనోత్సాహాన్ని నింపిన ఆల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం నింపాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభించడమే కాకుండా అవకాశాలు సైతం మెరుగుపడతాయని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ రుద్ర రాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిలతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో టెక్నో పాఠశాలలో ఆట్టహాసంగా నిర్వహించినటువంటి స్పెక్ట్రమ్ (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు) కు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత విగ్రహానికి పూజా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వైభవాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతామని, విజయవకాశాలను మెరుగు పరచుకోవచ్చని తెలుపుతూ నేటి సమాజంలో సమయం భావం వలన చాలావరకు సాంస్కృతిక కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోతున్నారని కానీ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించి వాటిలోని మాధుర్యాన్ని స్వీకరించినట్లయితే కార్యకలాపాలు చాలా ఉషారుగా కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వైభవాన్ని చాటి చెప్పేదందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో నిధులను కేటాయిస్తూ కళలను పెంపొందిస్తున్నారని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా



ప్రణాళికలను రూపొందిస్తూ వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేయడం చాలా గొప్ప విషయమని, ఇతర విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ విద్యను అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. అతిథి రుద్రరాజు మాట్లాడుతూ... విద్యార్థులు రోజువారి కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని, వాటిలో పాల్గొనే వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. నరేందర్ రెడ్డి సాధ్యంలో విద్యార్థులకు అన్ని విధాలుగా చేయూతనిచ్చి, వారి అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవడం తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఒక గొప్ప వరమని చెప్పారు. అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ పరిరక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి నృత్యాలు, నాటికలు వినిపించినటువంటి గేయాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# సంక్రాంతిలోపు ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించాల్సిందే..

- తక్షణమే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాల్సిందే..
- లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో మహోద్యమం చేస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** వచ్చే సంక్రాంతి లోపు ఫీజు రీయంబర్స్ మెంట్ మొత్తాన్ని చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత మహోద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు. అట్లాగే ఇచ్చిన మాట మేరకు కట్టుబడి వెంటనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ 'దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్' పేరిట తాను నిర్వహించిన కోచింగ్ సెంటర్ లో చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు రాగుల నగేశ్ (జూనియర్ లెక్చరర్), అమర్ నాథ్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్), రాజశేఖర్, వెంకటేశ్ (సీఆర్పీఎఫ్), కార్తీక్, ప్రియాంక (గ్రూప్ 4) మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది మాతోసహా ప్రతి పేదవాడి కల, డబ్బుల్లేక కోచింగ్ తీసుకునే స్తోమత లేక ఆగిపోయినమని ఈ సమయంలో బండి సంజయ్ మా కోసం ముందుకొచ్చి ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచిత భోజన, వసతి కల్పించారు. లక్ష వ్యయమయ్యే కోచింగ్ ను ఉచితంగా అందించారు. బండి సంజయ్ వల్ల ఈరోజు ఉద్యోగం సాధించాం బండి సంజయ్ కుమార్ కి మేం రుణపడి ఉంటాం. పేదలకు మీరు చేస్తున్న మేలును ఎన్నటికీ మరువలేమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... బిశ్వాల్ కమిటీ 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రకటించి 4 ఏళ్లయిన వాటిని భర్తీ చేయలే అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి, 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోందని



ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 అక్టోబర్ లో ప్రకటించింది. ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసింది. అభ్యర్థులకు అపాయిట్ మెంట్ లెటర్లు కూడా ఇచ్చింది. కానీ యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని నిరుద్యోగులకు రూ.4 వేల భ్రుతి ఇస్తామని మాట తప్పిందని ఒక్కో నిరుద్యోగికి రూ.48 వేలు బకాయి పడింది. వెంటనే ఆ బకాయి ఇవ్వాలని, 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని లేనిపక్షంలో బీజేపీ పక్షాన తీవ్రమైన ఆందోళనలు చేసేందుకు సిద్ధమవుతోందన్నారు. సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయంబర్స్ మెంట్ సొమ్మును చెల్లించాల్సిందేనని లేనిపక్షంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచి తీరుతామన్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టెండర్లను ఆహ్వానించిన నరేంద్రమోదీ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహరావు అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్. వారికి మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేనేలేదన్నారు.